రాజ్యలక్ష్మి కోలాస్కర్

# మగవాళ్ళు వర్ధిల్లాలి

ప్లాట్‌ఫాం కోలాహలంగా సందడిగావుంది. రవళి మనసు మాత్రం చాలాదిగులుగా వుంది. ఆమె కూర్చునివున్న మద్రాసు మెయిల్ నిముషంలోనో అరనిముషంలోనో కదిలేట్లుంది. బెంగగా ప్లాట్‌ఫాంమీద నించున్న తల్లిదండ్రుల్నీ చెల్లెల్నీ చూస్తోంది.

"సూట్‌కేస్ జాగ్రత్తమ్మాయ్! తల దగ్గర పెట్టుకుని పడుకో! మెయిల్ తెల్లవారుజామున కల్లా మద్రాసు వెళ్ళిపోతుంది. మెలకువ వస్తుందో రాదో అలారం తీసుకెళ్ళమంటే విన్నావుకాదు."

"అసలు నిద్రపడ్తుందో లేదో అనుమానమే నాన్నా! ఒకవేళ పట్టినా కంపార్టుమెంట్‌లో సందడికి మెలకువ వచ్చేస్తుందిలే!"

"ఎలా చేరుకుంటావో ఏమోనమ్మా! కనీసం మద్రాసులో నిన్నెవళ్ళన్నా రిసీవ్ చేసుకుని బృందావన్ ఎక్స్‌ప్రెస్ ఎక్కించే వాళ్ళుంటే మాకింత బెంగ వుండకపోను. ఉద్యోగస్థుల బతుకులు మరీ బానిస బతుకులు. కావాలన్నపుడు నాలుగు రోజులు శెలవుకూడా దొరికిచావదు. బెంగుళూరులో అన్నయ్య ఫ్రెండ్ స్టేషన్‌కొస్తారుగా భయమక్కరలేదు" ఆయన కూతురికి ధైర్యం చెప్తున్నాడో తనకితనే ధైర్యం చెప్పుకుంటున్నాడో అర్థంకాలేదు.

"మొట్టమొదటిసారి అంతదూరం ఒంటరిగా పంపిస్తున్నాం. ఎలా వెళ్తావో ఏమిటో" రవళి తల్లికి కళ్ళలో నీళ్ళు నిండాయి. కంఠం పూడుకుపోయింది.

"అక్కా! నువ్వు మళ్ళీ సంవత్సరం వరకూ రావా?" ఏడుపు లంకించుకుంది చెల్లెలు. వీళ్ళని చూసి రవళికి ఏడుపొస్తోంది. ఆపుకోవడానికి విశ్వప్రయత్నం చేస్తూండగానే మెయిల్ కూతవేసి కదిలింది. తల్లిదండ్రులు తను కనుమరుగయ్యేంతవరకూ చెయ్యూపుతూ వుండిపోయింది. తర్వాత కంపార్టుమెంట్‌లో వాళ్ళెవరూ చూడకుండా కళ్ళు తుడుచుకోవడానికి ప్రయత్నిస్తూ సర్దుక్కూచుంది.

రవళిది విండో దగ్గర సింగిల్‌సీట్. ఆమె ఎదురుగా వున్న సీట్లో పాతికేళ్ళ యువకుడు ట్రెయినెక్కిన దగ్గర్నుంచి ఆమెని ఎంతో ఆసక్తిగా చూస్తున్నాడు. రవళి కొంచెం స్థిమిత పడగానే సీట్లోంచి కొద్దిగా ముందుకు వంగి చనువుగా అడిగాడు.

"మీ పేరేమిటండీ?"

"రవళి" సంకోచంగా చెప్పింది.

"ఎంత బావుందో పేరు! మీలాగే" అనబోయి గబుక్కున మింగేశాడు.

"చదువుకోడాని కెళ్తున్నారా బెంగుళూరు?"

"అలాంటిదే"

"అంటే?"

"రీసెర్చి చెయ్యటానికి. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్సెస్"

"ఏమిటీ! మీరు... మీరు రీసెర్చి స్టూడెంటా? ఇంటర్‌మీడియెటో బియస్సీనో అనుకున్నాను" సిన్సియర్‌గా ఆశ్చర్యపోయాడతను

"ఇంటర్మీడియెట్‌కోసం ఏలూరునుంచి బెంగుళూరు వెళ్తారా ఎవరైనా?" చురుగ్గా అంది రవళి.

అతను మాట్లాడకుండా ఆమె వంకే చూస్తూండిపోయాడు. ఆ చూపులు ఇబ్బందిగా అన్పించి తల తిప్పి చీకట్లోకి చూడసాగింది.

ఆమె తల లోనికి తిప్పగానే అన్నాడు.

"నా పేరు రవి. సెయింట్ జాన్స్ మెడికల్ కాలేజ్‌లో మెడిసిన్ చదివాను. ప్రస్తుతం హౌస్ సర్జెన్సీ. అమ్మవాళ్ళను చూడటానికి వచ్చాను" రవళి కేమనాలో తోచలేదు. కాస్సేపు నిశ్శబ్దం. విజయవాడ వచ్చి వెళ్ళిపోయింది.

"మీరు నిశ్చింతగా నిద్రపోండి. మద్రాస్‌లో నేను లేపుతాను. అన్నట్లు మీది పై బెర్తు అనుకుంటాను. మీరిక్కడే పడుకోండి. నేను పైకి వెళ్తాను" ఆమె అనుమతికోసం ఆగకుండానే పై బెర్తుమీద తన పక్క పరుచుకున్నాడు.

"గుడ్‌నైట్"

రవళికి అతను తీసుకొంటున్న చనువు నచ్చలేదు. కట్టింగ్‌గా సమాధానం చెప్పాలనుకుంది. మళ్ళీ "ఎందుకొచ్చిన గొడవ అసలే రాత్రిపూట ఒంటిగా ప్రయాణం చేస్తోంది తను" అనుకొని అయిష్టంగా "గుడ్‌నైట్" చెప్పింది.

మద్రాసు రాకుండానే మెలకువ వచ్చేసింది రవళికి. కిటికీ లోంచి బయటికి చూస్తూ ఆలోచించసాగింది. "సంవత్సరమంతా ఇంటికి రాకుండా వుండగలదా తను! హాస్టల్ ఎలా వుంటుంది! బెంగుళూరులో స్టేషన్‌కి అన్నయ్య ఫ్రెండ్ వస్తాడో రాడో! అతను రాకపోతే ఏంచెయ్యాలి? సరిగ్గా ఈ సమయానికే అన్నయ్యక్కూడా కాన్ఫరెన్స్ రావాలి కాబోలు"

టైము చూసుకుంది. నాలుగవుతోంది. ఇంకో అరగంటలోనో ముప్పావుగంటలోనో మద్రాసు వచ్చేస్తుంది. కేబినెట్ స్ప్రెడ్ మడిచి సూట్‌కేస్ లో పెట్టింది. బ్రషింగ్ కానిచ్చి బొట్టుపెట్టుకునేసరికి కంపార్ట్‌మెంట్‌లో ఒక్కొక్కరు లేచి సామాన్లు మూటగట్టుకునే ప్రయత్నంలో పడ్డారు. వాళ్ళందర్నీ చూస్తూకూర్చుంది రవళి.

"హల్లో గుడ్‌మార్నింగ్! అప్పుడే రెడీ కూడా అయిపోయారే!" ఎదురుగా రవి.

"మళ్ళీ మొదలు బోర్" అనుకుంది రవళి.

అతను చకాచకా దుప్పటి, ఎయిర్‌పిల్లో సర్దేశాడు. అయిదు నిముషాల్లో బ్రష్ చేసేసుకుని తల దువ్వుకుని రవళి ముందు కూర్చున్నాడు.

అతను నోరు తెరవబోతుండగా తీరాన కనిపిస్తున్న మద్రాసు ప్లాట్‌ఫారం లైట్లు చూపించింది వేలితో!

అతను లేచి రవళి సూట్‌కేసూ, అంతకంటే చిన్నదిగా వున్న తన సూట్‌కేసూ ఒకచోట పెట్టాడు. రవళి వారించబోయింది. అతను అడ్డుకుని అన్నాడు. "మన కంపార్ట్‌మెంటు ప్లాట్‌ఫాం చివరికి వుంటుందండీ! వెయిటింగ్ రూమ్‌కెళ్ళాలంటే కనీసం ఓ మైలు దూరం నడవాలి. ఇక్కడి పోర్టర్లు మిమ్మల్ని తమిళంలో గాభరా పెట్టేస్తారు. అంచేత సెల్ఫ్ హెల్ప్ ఈజ్ దిబెస్ట్ హెల్ప్. పదండి ట్రెయిన్ ఆగింది."

రెండుసూట్‌కేసులూ అతనే పట్టుకున్నాడు. రవళికి చచ్చేంత మొహమాటంగా వుంది. "కనీసం ఆ చిన్నదైనా ఇలా ఇవ్వండి"

"మీ అందాల చేతులు కందేను పాపం ఎందుకు ఈ బెడద" అనాలన్పించింది రవికి. కొడ్తుందేమోనని భయంవేసి చిన్నసూట్‌కేస్ అందించాడు.

నిజంగానే వెయిటింగ్ రూమ్ ట్రెయిన్ ఆగిన పాయింట్ నుంచి చాలా దూరంగావుంది. రవళికి కాళ్ళు చేతులు రెండు నెప్పెట్టాయి. అదే తన సూట్‌కేసు మోస్తే చెయ్యి వూడివచ్చేసేది అనుకుంది.

"అన్నట్లు మనిద్దరం దంతధావనం కానిచ్చేశాం కదా! సరాసరి క్యాంటీన్‌కి పోదాం!" ఆమెనుంచి సమాధానాన్నాశించకుండానే అటువైపుదారి తీశాడు.

**ఆధునికంగా అలంకరించుకున్న ఓ యువతి బ్యాంక్‌లో అడుగుపెట్టింది. కూలింగ్ గ్లాసెస్ తీసి బ్యాగ్‌లో పెట్టుకుంటూ కౌంటర్లన్నీ ఖాళీగా ఉండడంతో అటూ ఇటూ చూసింది. దిలీప్ పెదవులు చిరునవ్వుతో విచ్చుకున్నాయి.**

నిస్పృహాయంగా అతన్ననుసరించింది రవళి.

బ్రేక్‌ఫాస్ట్ అయింది. అతను బిల్లు రవళిని చూడనుకూడా చూడనివ్వలేదు.

"బృందావన్‌లో మీ సీట్ నెంబరెంత?" అడిగాడు రవి.

"జి–31" ఒకసారి టికెట్ చూసి చెప్పింది. అతని సీటు తన పక్కనే కాకుండా వుంటే బావుణ్ను భగవంతుడా!" అనుకుంటూ.

అతనేం మాట్లాడలేదు.

6–30 అవుతోంది. అతను లేచాడు. "రండి ప్లాట్‌ఫాం మీదకి వెళ్దాం. ట్రెయిన్ ఏడింటికి స్టార్ట్ అవుతుంది."

ప్లాట్‌ఫాం నెంబరు కనుక్కొని వచ్చాడు. అక్కడికి వెళ్ళగానే సూట్‌కేస్ కిందపెట్టి అన్నాడు. "మీరు ఇక్కడే వుండండి. నేను అయిదు నిముషాల్లో వచ్చేస్తాను" హడావుడిగా వెళ్ళిపోయాడు.

ట్రెయిన్ కదలడానికి అయిదు నిముషాలుందనగా పరుగెత్తుకుంటూ వచ్చాడు. "రండి" అంటూ. ఈ సారి రెండు సూట్‌కేసులూ పట్టుకుని కంపార్టుమెంటులోకి ఎక్కేసాడు. 'ఖర్మ' అనుకుంటూ అతని వెనకాలే ఎక్కింది రవళి.

కొంచెం స్థిమితపడ్డాక చెప్పాడు. "నా సీటు సి కంపార్టుమెంటులో వుంది. టిటిఇ దగ్గరికెళ్ళి మార్పించుకొచ్చాను. ఒకవేళ మీ అన్నయ్య ఫ్రెండ్ బెంగుళూరులో స్టేషన్‌కి రాకపోతే ఖంగారు పడతారేమోనని"

ప్రయాణం పొడవునా అతనేమో మాట్లాడుతూనే వున్నాడు. రవళికి విసుగ్గా అన్పించి తల వెనక్కి వాల్చి కళ్ళు మూసుకుంది. రవి వూరుకున్నాడు.

"కంటోన్మెంట్ వచ్చేసిందండీ! దీని తరువాత బెంగుళూరు సిటీ" చెవిలో రవి గొంతు వినిపిస్తుంటే కళ్ళు తెరిచింది రవళి. ఆమె కళ్ళు తెరవగానే నవ్వుతూ అన్నాడు. "రాత్రి నిద్ర పట్టలేదా! అంత బాగా నిద్రపోయారు?" రవళి నవ్వేసి వూరుకుంది.

బెంగుళూరు స్టేషన్‌లో రవళి అన్నయ్య ఫ్రెండ్ సుదాకర్ కోసం వెతుకుతుంటే ఆమె పక్కనే నిల్చున్నాడు. ప్రయాణికులు దాదాపు అంతా వెళ్ళిపోయారు. సుధాకర్ ఎక్కడా కన్పించకపోయేసరికి రవళికి ఒక్కసారి నీరసం వచ్చేసింది. రవి వంక తిరిగింది. "నేను వెళ్తానండీ! చాలా సహాయం చేశారు. థాంక్స్"

మిమ్మల్ని హాస్టల్ దగ్గర దించి వెళ్తాను. పదండి" సూట్‌కేస్ అందుకున్నాడు.

"వద్దండీ! నేను వెళ్ళగలను" ఖంగారుగా ఇంకేమో అనబోతున్న రవళిని వారించాడు.

"చూడండీ మీకు బెంగుళూరు తెలియదు కదా!



తెలియని చోట ఒంటరిగా ప్రయాణించడంమంచిది కాదు. మనం ఇంకా ఆలస్యం చేస్తే ఆటోలు దొరకవు. బస్సులు మొదలే దొరకవు కదండీ"

ఆటోలోనుంచి బయటికి చూస్తూ కూర్చుంది. ఆమె మనసులో రకరకాల భావాలు "ఇతనేమిటి జిడ్డులా పట్టుకున్నాడు! ఒకవేళ సుధాకర్ హాస్టల్ దగ్గర వెయిట్ చేస్తున్నాడేమో! తనని ఇతనిని ఒకే ఆటోలో చూస్తే ఏమనుకుంటాడు! అన్నయ్యకి చెప్తే అన్నయ్యేమనుకుంటాడు. అంతలోనే నిర్లక్ష్యం" అనుకోనిద్దు! అయినా ఆ సుధాకర్ పుద్దేశమేమిటి! స్టేషనుకి వస్తానని అంత నమ్మకంగా ఉత్తరం రాసి, రాకపోతే కొత్తచోట ఇంగారు పడుతుందనే ఊహ కూడాలేదు. నిజంగా ఇతనెంతో సహాయం చేశాడు. ఇతను లేకపోతే తప్పిపోయేది కాదేమోకాని ఎంత అవస్థలు పడేది!"

"ఇదేనండీ మీ హాస్టలు" ఉలిక్కిపడి ఈ లోకంలోకి వచ్చింది రవళి. ఆగి పర్సుతీసి పదిరూపాయల నోటు అతనికివ్వబోయింది. అతను అందుకోలేదు. "వుంచండి నేను మిమ్మల్ని చూడటానికి వచ్చినపుడు మీ కాంటీన్‌లో ఆతిథ్యం ఇద్దురుగాని! నేనెలాగూ ఈ ఆటోని మా కాలేజ్ వరకూ తీసికెళ్తాను కదా!"

బలవంతం చేసినా అతను తీస్కోడని అతని వాలకమే చెప్తోంది. డబ్బులు పర్సులో పెట్టేసుకుని చిరునవ్వుతో మనస్ఫూర్తిగా అంది. "ముక్కుముఖం తెలియకపోయినా నాకోసం ఎంతో శ్రమ పడ్డారు. సహాయం చేశారు. థాంక్యూండీ!"

"ఇట్‌వాజ్ ఏ గ్రేట్ ప్లెజర్. హోప్ టు సీయు ఎగైన్" ఆమెను వదలి వెళ్ళాలని లేదతనికి. ఎంతో రిలక్టెంట్‌గా ఆటో ఎక్కి వెయ్యాపుతూండగా ఆటో కదలిపోయింది.

** ** **

మధ్యాహ్నం రెండుగంటల ఇరవై నిముషాలవుతోంది. బ్యాంకులో క్లర్కులందరూ కౌంటర్లలో పని ఆపేసి కబుర్లు చెప్పుకుంటూ లంచ్‌కి లేవడానికి ఉద్యుక్తులవుతున్నారు. డ్రాఫ్ట్ కౌంటరులోని క్లర్కు డ్రాఫ్టు పుస్తకాలని ఆఫీసరుకిచ్చేసి సేవింగ్స్ కౌంటరు దగ్గరకొచ్చాడు.

"ఇంక పని కట్టిపెట్టిలే భాయ్" టైమయిపోయిందిలే. సేవింగ్స్ కౌంటరులోని క్లర్కు టోకెన్లు డ్రాయర్లో పెట్టేసి లేచి నిలబడ్డాడు. అప్పుడే ఒక వ్యక్తి హడావుడిగా బ్యాంక్‌లోకి ప్రవేశించాడు. గడియారం వంక చూశాడు. రెండు ఇరవయ్యయిదయింది. "అమ్మయ్య" అనుకుని సేవింగ్స్ కౌంటరు దగ్గరికి వచ్చాడు. "సర్ నా అకౌంట్ క్లోజ్ చెయ్యాలి. పాస్‌బుక్ చెక్‌బుక్ తెచ్చాను. లెటర్‌కూడా!" అవన్నీ క్లర్కు సూర్యనారాయణకి అందించబోయాడు. అతను మాత్రం వాటిని అందుకోకుండా అన్నాడు "టైమయిపోయిందండీ! రేపురండి!"

"ఇంకో అయిదు నిముషాలుంది కదండీ!"

"ఆ వాచ్ తప్పండి. సరి చెయ్యమని ప్యూన్‌కి చెప్తే విన్లేదు. రెడ్డీ! ఆ వాచ్ రెండున్నర పెట్టేయ్! "ప్యూన్‌ని కేకేసి కదలబోయాడు.

"ఆ గడియారం కరక్టే తిరుగుతోందండీ. నాకు ట్రాన్స్‌ఫరయింది. ఈ రోజే వెళ్ళిపోతున్నాను. దయచేసి చెయ్యండి సర్! ప్లీజ్!"

"ఇలా చివరి నిముషంలో వచ్చి మా పీకలమీద కూర్చుంటే ఎలాగండి?"

"ఇదివరకెప్పుడూ ఇలా చెయ్యలేదుకదండీ! ఈ ఒక్కసారికే కదా!"

"ఓ పనిచెయ్యండి! మీరెలాగూ ఆ వూళ్ళో ఏదో బ్యాంక్‌లో ఎకౌంట్ ఓపెన్ చేస్తారు కదా! ఆ బ్యాంక్‌ద్వారా పోస్టులో పంపించండి".

"ఇప్పుడు డబ్బులవసరమండీ! అందుకే ఇంతగా రిక్వెస్ట్ చేస్తున్నాను. పోనీ అకౌంట్ క్లోజ్ చెయ్యొద్దు. డబ్బులు డ్రా చేసుకుంటాను."

"అయితే మీరువెళ్ళి ఆఫీసర్‌తో మాట్లాడండి. ఆయనా కాషియర్ ఇద్దరూ ఒప్పుకుంటే మూడింటి వరకూ వెయిట్ చెయ్యండి. లంచవర్ అయ్యాక చేస్తాం"

అతను ఆత్రుతగా ఆఫీసర్ టేబుల్ దగ్గరికి వచ్చాడు. ఆఫీసర్ దిలీప్‌కుమార్ తన డ్రాయరుకి తాళంవేసి లేవబోతున్నాడు.

ఆగంతకుణ్ణి చూసి విసుగ్గా మళ్ళీ కుర్చీలో కూలబడ్డాడు.



## పతిభక్తి

"నేను తాగి ఇంటికెళ్ళి తూలిపోగానే మా ఆవిడ నా బూట్లు విప్పుతుందోయ్" చెప్పాడు చిదానందం రమానందంతో.

"ఆహా! మీ ఆవిడకెంత పతిభక్తి" అన్నాడు రమానందం.

"పొరపాటు. ఆ బూట్లు విప్పేది వాటితో నన్ను వాయించడానికే" తాపీగా చెప్పాడు చిదానందం.

—మల్లాం సుధాకర్
(జువ్వలపాలెం)

కడుపులో ఎలకలు పరుగెడుతున్నాయి. టిఫిన్ కారియర్ ఆహ్వానిస్తోంది. సూర్యనారాయణకి అతనికి మధ్య జరిగిన సంభాషణంతా విన్నా విన్పించనట్టు ఊరుకున్నాడు. అతను లోనికి రావటం చూసి "జలగల్లా పట్టుకుంటే ఓ పట్టాన వదలరు" అని విసుక్కున్నాడు.

అతను తన విన్నపాన్ని మొదట్నుంచి చివరి వరకూ మరోసారి విన్నవించుకున్నాడు. "కౌంటర్ క్లర్కు కాషియర్ ఇద్దరూ లంచ్‌కి వెళ్ళిపోయారు కదా! మీరు బయట వెయిట్ చెయ్యండి వాళ్ళొచ్చేవరకూ."

"సర్! మీరు చేసెయ్యకూడదా! అయిదు నిముషాల పని" ప్రాధేయపడ్డాడతను.

దిలీప్‌కి ఒళ్ళు మండిపోయింది. "క్లరికల్ వర్కు నేనెలా చేస్తానండీ! అయినా మీ అవసరాలే తప్ప మా గురించి కొంచెమైనా ఆలోచించరేం! మేం తిండీతిప్పలు తినక్కర్లేదా! ప్లీజ్ వెయిట్ అవుట్‌సైడ్"

మరో మాటకి అవకాశం ఇవ్వకుండా లేచి చేతులు కడుక్కోవడానికి వాటర్‌కూలర్ దగ్గరికి వెళ్ళాడు. అతను ఉస్సురనుకుంటూ కారిడార్‌లో వేసివున్న సోఫాలోకూలబడ్డాడు.

దిలీప్ చేతులు కడుక్కుని క్యారియర్ అందుకోబోయాడు. అదే క్షణంలో ఆధునికంగా అలంకరించుకున్న ఓ యువతి బ్యాంక్‌లో అడుగుపెట్టింది. కూలింగ్ గ్లాసెస్ తీసి బ్యాగ్‌లో పెట్టుకుంటూ కౌంటర్లన్నీ ఖాళీగా వుండటంతో సందిగ్ధంగా అటూ ఇటూ చూసింది. దిలీప్‌కుమార్ తనవంకే చూస్తుండటం గమనించి అతని వైపుకి నడిచింది. దిలీప్ పెదవులు చిరునవ్వుతో విచ్చుకున్నాయి. సమాధానంగా ఆమెకూడా చిరునవ్వు నవ్వి తీయటి కంఠంతో ఇంగ్లీషులో అడిగింది.

"నాకు రెండు డ్రాఫ్టులు కావాలి. ఇప్పుడు ఇవ్వగలరా? లేక నేను మరీ లేట్‌గా వచ్చానా?"

గులాబీ రంగులో మెరుస్తున్న ఆమె పెదవుల కదలిక


కోడాల కోడాల
కొడుకు పెళ్ళాము
వివరాలు
త్వరలో



## సిగ్గు

శోభనం రాత్రి వధూవరులు ఒకళ్లనొకళ్లు అలా చూసుకుంటూనే వున్నారు.

"సిగ్గుగా వుందా?" చాలా సేపటికి అడిగాడు వరుడు.

"అవును" చెప్పింది వధువు.

"ఎందుకు?"

"అందమైన ఆడపిల్లనుంచుకొని మీరింకా లైటార్పనందుకు" చెప్పింది వధువు.

—మల్లాం సుధాకర్
(జువ్వలపాలెం)

చూస్తుంటే దిలీప్ కడుపులో ఎలకలు సడెన్‌గా నిదురపోయాయి. చిలిపి చేపపిల్లల్లాంటి కాటుక కళ్ళను చూస్తూ తన కారియర్ సంగతి పూర్తిగా మరిచిపోయాడు.

"నో! నో! నాటెటాల్. రండి" తన టేబుల్‌వైపుకి దారితీశాడు. తన సీట్లో కూర్చుంటూ ఎదుటనున్న కుర్చీని చూపించి "కూర్చోండి" అన్నాడు.

ఆమె కూర్చుని బ్యాగ్‌లోంచి డబ్బు తీసి సందేహంగా అంది. "క్యాషియర్ లేరు. కౌంటరులో ఎవరూలేరు. వాళ్ళొచ్చేవరకూ వెయిట్ చెయ్యాలా?"

"డోంట్‌వర్రీ! క్యాష్ నా దగ్గరుంచి క్యాషియర్ వచ్చిన తరువాత కట్టేస్తాను. డ్రాఫ్టు నేనే వ్రాస్తాను. పర్టిక్యులర్స్ చెప్పండి".

డబ్బు అతని ఎదుట పెట్టి బ్యాగ్‌లోంచి కర్చీఫ్ తీసుకుని సుతారంగా పైపెదవి మీద చెమట బిందువుల్ని అద్దుకుంటూంటే ఆ కర్చీఫ్‌కి వున్న ఇంటిమేట్ పరిమళం గాలిలో తేలివచ్చి దిలీప్‌ని గిలిగింతలు పెట్టింది.

"రెడ్డీ!" ప్యూన్‌ని పిల్చాడు. డబ్బిచ్చి రెండు కూల్ డ్రింక్స్ పట్టుమ్మన్నాడు.

"వద్దండీ!" మొహమాటంగా వారించిందామె.

"ఫరవాలేదండీ! ఎండలో వచ్చారు. రిఫ్రెషింగ్ గా వుంటుంది. మీరు డ్రాఫ్టు పర్టిక్యులర్స్ చెప్పండి!'

ఆమె చెప్తుంటే వోచర్స్ వ్రాశాడు. ఆమె "నేను వ్రాస్తాను" అన్నా ఒప్పుకోలేదు. తరువాత డ్రాఫ్టులు వ్రాశాడు. తను సంతకం చేసేసి ఫోంచేస్తున్న కొలీగ్ దగ్గరకెళ్ళి అప్పటికప్పుడు రెండో సంతకం చేయించా డు. చిరునవ్వుతో ఆమెకందించాడు. అంతలో ప్యూన్ కూల్ డ్రింక్‌లు తెచ్చాడు. ఒకటి ఆమె ముందుకి జరిపాడు.

కృతజ్ఞతా పూర్వకంగా చిరునవ్వు నవ్వి డ్రాఫ్ట్సు అందుకుని బ్యాగ్‌లో పెట్టుకుంది. కూల్‌డ్రింక్స్ సిప్ చేస్తూ అంది. "మీ బ్యాంకులో కస్టమర్ సర్వీస్ నిజంగా ఎక్సలెంట్. బ్యాంకులు జాతీయం చేశాక కస్టమర్ సర్వీస్‌కేమాత్రం ప్రాధాన్యం ఇవ్వడంలేదని అందరూ ఎందుకలా ఆడిపోసుకుంటారో అర్థంకాదు. అదో ఫ్యాషనేమో"

అవునండీ! ప్రతివాళ్ళకి విమర్శించడమే చేతనవుతుంది. నిజానికి కస్టమర్ల సంతృప్తే మా సంతోషంగా భావించి పని చేస్తాం మేము. మీరు మా బ్యాంకులో ఎకౌంట్ ఓపెన్‌చేసి చూడండి. ఆ విషయం మీకు ఇంకా బాగా తెలుస్తుంది.

"తప్పనిసరిగా! కాని మరోరోజు. ప్రస్తుతానికి మాత్రం సెలవు తీసుకుంటాను. థాంక్యూ వెరీమచ్"

"యూ ఆర్ మోస్ట్ వెల్‌కమ్"

గ్రేస్‌ఫుల్‌గా నడుచుకుంటూ వెళ్ళిందామె. అటు వైపే చూస్తున్న దిలీప్‌ని "అతని" గొంతు ఈ లోకంలోకి తీసుకొచ్చింది.

"సర్! మూడుగంటలయింది కదా! కొంచెం నా పని చూడండి"

"ఇంకా కౌంటర్ స్టాఫ్ రాలేదు కదండీ! కూర్చోండి. అంత ఖంగారైతే ఎలా?"

క్యారియర్ తీసుకుని లంచ్ రూమ్‌లోకి వెళ్తున్న దిలీప్‌కుమార్‌ని చూస్తూ కోపంగా గొణుక్కున్నాడతను.

"ఆడదాన్నై పుట్టినా బాగుండేది కదా"

** ** *

వీధి తలుపు చప్పుడయింది. చేస్తున్న టాటింగ్ పక్కనపెట్టి తలుపుతీసింది స్వాతి. ఎదురుగా వసుధ. స్నేహితురాల్ని చూడగానే స్వాతి ముఖం విచ్చుకుంది.

"రా! రా! ఎన్నాళ్ళకొచ్చావు. ఇవాళ ఆఫీసుకి శెలవా? ఎగ్గొట్టావా?"

"మంచినీళ్ళయినా ముఖాన పొయ్యకుండా ఏమిటే ఈ ప్రశ్నలు?"

"మంచినీళ్ళేం ఖర్మ షర్బత్ చేస్తాను. రా! వంటింట్లోకి పోదాం!"

స్వాతి షర్బత్ చేస్తుంటే అంది వసుధ. "స్వాతీ నువ్వు ఈ రోజు ప్రత్యేకించి చెయ్యాల్సిన పనులేమన్నా వున్నాయా?"

"లేవే? ఎందుకలా అడుగుతున్నావు?"

లతా థియేటర్‌లో "చౌ దవీకా చాంద్" సినిమా ఆడుతోందట. .అలా అని నాకివాళే తెలిసింది. ఇవాళే చివరి రోజట. మనిద్దరం ఆ సినిమా చూడాలని టైటిల్‌సాంగ్ విన్నప్పుడల్లా అనుకునేవాళ్ళం గుర్తుందా? అందుకే ఆఫీసుకి హాఫ్‌డే లీవ్ పెట్టేసి వచ్చాను. త్వరగా తయారవు వెళ్దాం."

"ఆయనకి చెప్పకుండా..." సందేహంగా అంది స్వాతి.

"ఏమి ఒబీడియంట్ పెళ్ళాం!" వెక్కిరించింది వసుధ. "మీ ఆయనేమీ అనడని నాకు తెలుసులేవోయ్! అందుకే ముందుగా చెప్పక పోయినా వచ్చేశాను. పదపద. మార్చు చీర!"

త్వరత్వరగా టీచేసి ఫ్లాస్కులో పోసేసింది. తయారయి భర్తకోచీటి వ్రాసి తలుపుకి వేసిన తాళానికా చీటి అమర్చి వసుధతో బయటపడింది.

వీధిలో ఒక ప్రక్కగా నిలబడివున్న ఆటో దగ్గరికివెళ్ళి అడిగారు.

"రెండు రూపాయలు ఎక్స్‌ట్రా ఇవ్వండి." ఆటోవాడు తమ మామూలు పాటని వల్లించాడు. అది విన్నప్పుడల్లా స్వాతికి ఒళ్ళు మండిపోతుంది. తీక్షణంగా అంది. "ఎందుకివ్వాలి పట్టపగలు ఆ థియేటర్‌దగ్గరకి బేరం దొరకదనే భయంకూడా వుండదు కదా!"

ఆటోవాడు నిర్లక్ష్యంగా అన్నాడు. "కుదరదండీ! ఎక్స్‌ట్రా ఇస్తేనే వస్తాను."

"సరే!" స్వాతి వసుధతో అంది. నువ్విక్కడే వుండు. నేను ఆ ట్రాఫిక్ పోలీసును పిలుస్తాను. మీటర్ ప్రకారం ఎలా రాడో చూస్తాను"

"ఎందుకొచ్చిన గొడవలేవే! మరో ఆటోలో పోదాం పద!"

"వాడైనా ఇలాగే అంటాడే! అసలు ఈ ఆటోడ్రైవర్ల లక్షణమే అది. నువ్వుండు నేను నిముషంలో వస్తాను."

స్వాతి చౌరాస్తాలో నుంచున్న ట్రాఫిక్ పోలీసు దగ్గరికెళ్ళింది. అతనితో విషయం చెప్పగానే స్వాతి వెంట అంగలు ఫంగలు వేసుకుంటూ వచ్చేశాడతను.

"క్యాభాయ్!నీ మీటరు పనిచేయట్లేదేంటి!"

ఆటోవాడు హడావుడిగా మీటరు వేశాడు. "అదేం లేద్సార్ రండి మేడమ్ వచ్చి కూర్చోండి. ఇంత మాత్రానికే పోలీసుల దాకా ఎందుకు?"

స్వాతి వసుధ ఆటోలో కూర్చున్నారు. పోలీసు వంగి స్వాతి వైపు చూస్తూ అన్నాడు. "మేడమ్! మీటరు చార్జి

కూర



మీద ఒక్క పైసా కూడా ఎక్కువ ఇవ్వద్దు. డ్రైవరేమైనా గొడవ చేస్తే మీరు తిరిగి వచ్చి నాకు రిపోర్టు చెయ్యండి. నేను నంబరు నోట్ చేసుకుంటున్నాను''

స్వాతి చిరునవ్వుతో తలవూపి అంది. ''అలాగే! థాంక్యూ వెరీమచ్''

ఆటో లలా థియేటర్ ముందు ఆగుతూనే అక్కడ క్యూని చూసి నీరస పడిపోయింది వసుధ.

''అపుడే రెండున్నర అయిపోయింది. ఇంకా ఎంత క్యూ వుందో! మనకేం దొరుగుతాయే టిక్కెట్లు! ఆటో దిగటం కూడా ఎందుకు?''

''ప్రయత్నించి చూద్దాం పద'' స్వాతి వసుధ క్యూ దగ్గరకెళ్ళారు. క్యూలో నాలుగోస్థానంలో నుంచున్నావిడ కొంచెం సాత్వికురాలిలా కనిపించింది. ఆవిడని ''మీక్కూడా తీసుకోండి'' అని రిక్వెస్ట్ చేస్తూ టీ ఇచ్చింది. అంతలోకే కౌంటర్ దగ్గర కొట్లాట ప్రారంభమయింది. ఇంక పది పదిహేను టిక్కెట్లు మాత్రం వున్నాయని ఎలాగో క్యూలో వాళ్ళకి తెలిసింది. అంతే! ఒక్కసారి క్యూ బెదిరిపోయింది. మగవాళ్లలో కొట్టుకోవటం గుద్దుకోవటం తన్ను కోవం మొదలయింది. ఆడవాళ్ళంతా బెదిరిపోయి ఇవతలికి జరిగారు. కొట్లాట మరింత తీవ్రం కావటంతో బుకింగ్ క్లర్కు పెద్దచెప్పుడుతో కౌంటర్ మూసేసి హౌస్‌ఫుల్ బోర్డు పెట్టేశాడు. జనం గుంపులు గుంపులుగా నిలబడి నిరాశగా మూసిన కౌంటరు వంక చూస్తున్నారు. కొందరు బ్లాక్‌లో కొనడానికి ప్రయత్నిస్తున్నారు.

వసుధ బయటికి నడవబోయింది. స్వాతి ఆమె చెయ్యి పట్టుకుని మూసివున్న గ్లాస్‌డోర్ వైపు నడిచింది.

''ఇంకా అటెందుకే!'' వసుద విసుక్కుంది.

''ఎందుకో నీకే తెలుస్తుంది చూస్తుండు''

గేట్ కీపర్‌తో అంది స్వాతి ''నేను థియేటరు మేనేజర్‌తో మాట్లాడాలి గేటు తెరవండి''

''టిక్కెట్లయిపోయాయమ్మా! మేనేజరేం చెయ్యలేడు వెళ్ళిపోండి''

''ముందు నువ్వు గేటు తెరువు తరువాత సంగతి నీకనవసరం'' స్వాతి కంఠంలో ఆజ్ఞలొంగిచూసింది. అయిష్టంగానే గేటు తీశారు. వాళ్ళిద్దరి వెనకే మళ్ళీ మూసేశారు.

మేనేజరు రూమ్‌లోకి నడిచింది స్వాతి ఆమె వెనుకే వసుధ.

మేనేజరుని చూసి అందంగా చిరునవ్వు నవ్వి మృతిమెత్తని కంఠంతో వినసొంపైన ఇంగ్లీషులో అడిగింది స్వాతి ''ఈ సినిమా చూడాలని ఎంతో హోప్‌తో వచ్చామండి ఆటో దొరకటం ఆలస్యమయింది. మీ దగ్గర సామాన్యంగా ఓ డజను టిక్కెట్ల వరకు వుంటాయట కదు! దయచేసి రెండు టిక్కెట్లివ్వగలరా?''

''ష్యూర్! ష్యూర్'' డ్రాయరు సొరుగు తెరిచి టిక్కెట్లిచ్చాడు స్వాతి అందించిన డబ్బు తీసుకుంటూ. నవ్వుతు అన్నాడు. ''హేవ్ ఎనైస్ టైమ్''

''ఓ ఎస్ థాంక్యూ''

హాల్లోకి వెళ్ళి సీట్స్ వెతుక్కుని కూర్చున్నాక అంది. ''స్వాతీ! నీ మీద నీకెంత నమ్మకం! మేనేజరు ఇవ్వనంటే ఎంత ఇన్సల్టు''

''నేనడిగితే ఇవ్వననడని నాకు గ్యారెంటీగా తెలుసు వసూ! అది నా మీద నాకున్న నమ్మకం కాదు. మగవాళ్ళ బలహీనతల మీద నాకున్న నమ్మకం. చీరె చెంగు కన్పడితేనే చాలామంది మగవాళ్లు ఒళ్ళు మరిచిపోతారు. ఇంక ఆ చీరె తాలుకు చిన్నది అందమైన చిరునవ్వుతో సహాయం అడిగితే చెయ్యననే పురుషులు చాలా అరుదు. హౌస్‌ఫుల్ బోర్డు పెట్టాక వచ్చి టిక్కెట్లు కొనుక్కుని సినిమా చూట్టం నాకిది మొదటిసారికాదు. చాలాసార్లయింది అందుకే నేనెప్పుడూ పైకి అనకపోయినా మనసులో అనుకుంటుంటాను ''మగవాళ్ళు వర్ధిల్లాలి'' అని ఏమంటావు?

''చాలాగొప్ప దానివంటాను కాని టైటిల్స్ వచ్చేస్తున్నాయి. మేనేజరు విష్ చేసినట్లు చూసి ఆనందిద్దాం!''

*



## ఇంటర్‌వ్యూ

''మీరు రాజకీయాలలోకి రాకముందు ఏం చేస్తుండేవారు?'' అని అడిగాడో విలేకరి ఓ రాజకీయ నాయకుడ్ని.

''గుళ్లో భక్తుల తలపై శఠగోపురం పెడుతుండేవాడ్ని'' అని జవాబిచ్చాడు నాయకుడు.

—అవుతు మోహన్‌రెడ్డి
(చినపరిమి)


